1972



శ్రీలక్ష్మీ ప్రొడక్షన్స్

పాపం పసివాడు

పాపం పసివాడు

కథ:- వేణుగోపాలరావు జానకమ్మల కడుపుపంట ఆపసివాడు. మనిషిని మించిన మంచితనం ఒకొక్కప్పుడు ప్రమాదాలకు దారితీస్తుంది. దయార్ద్ర హృదయంతో నిలువనీడ ఇచ్చిన ఐనవాళ్ళే వేణుగోపాలరావు ఆస్తి కోసం భయంకర క్రూరమృగాల్లా ప్రవర్తించారు. లేక లేక పుట్టిన ఆపసివాడిమీద వాళ్ళకుట్రలు ప్రారంభం అయినాయి. డాక్టర్లకు కూడా అంతుపట్టని విచిత్రమైన వ్యాధి బాధించింది ఆ పసివాణ్ణి.

చికిత్సకోసం పసివాడు మేనమామతో మరో ఊరికి విమానంమీద బయలుదేరాడు. ఒక ఎడారిమీదుగా వెళుతుండగా గుండెనొప్పితో విమానాన్ని నడుపుతున్న మేనమామ మరణించాడు. విమానం ఇసుక కుప్పమీద కూలిపోయింది. అతికష్టంమీద మండే ఆ విమానం లోంచి తన ప్రియమైన కుక్కతో పాటు బయటపడి అంతు తెలియని ఎడారిలో క్రూరమృగాలమధ్య దారీ తెన్నూ తెలియక కొట్టుమిట్టాడసాగాడు., 'పాపం పసివాడు'

[తతిమా కథ తెరపై తప్పక చూడండి]

★ పాటలు ★

శ్లోకం — పి. సుశీల

లక్ష్మీం క్షీర సముద్ర రాజ తనయాం, శ్రీరంగ ధామేశ్వరీం
దాసీ భూత సమస్త దేవ వనితాం, లోకైక దీపాంకురాం
శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవ బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం, సరసిజాం, వందే,
ముకుంద ప్రియాం

సి. నారాయణరెడ్డి — పాట నెం. 2 — పి. సుశీల

ఓ బాబూ! మా బాబూ! నీ
కన్న మాకు పెన్నిధి ఎవరూ నీ
వున్న యిల్లె వెన్నెల వెలుగూ!
బంగారు కొండా, పగడాల తండ్రీ—ఓ
చిన్నారి పొన్నారి బాబూ! [మా బాబూ
చిన్నారి పాపలేని సిరిసంపద లెందుకు
"అమ్మా" అనిపించుకోని ఆడబ్రతుకు ఎందుకు
ఎన్ని నోములు నోచీ ఇన్నాళ్ళుగా వేచీ
కలల పంటగా నిన్నే కన్నానురా!
ముత్యాల నవ్వుల బాబూ... [మా బాబూ

కౌసల్య కన్నది రామయ్యను
యశోదమ్మ పెంచింది కృష్ణయ్యను
ఆ తల్లుల భాగాలే నాపాలి దీవనలై
కంటిపాపగా నిన్ను కన్నానురా
రవ్వల మువ్వల బాబూ [మా బాబూ
[బతుకంటే పూల పానుపే కాదురా
జగమంతా అమ్మ ఒడిలాంటిది కాదురా
కష్టాలు కలిగినా కన్నీళ్ళు పొంగినా
కలతపడక ముందుకు సాగాలిరా
చిన్నారి పొన్నారి బాబూ [మా బాబూ

ఆత్రేయ : పాట నెం. 3. పి. సుశీల

అమ్మా చూడాలి
నిన్నూ నాన్నను చూడాలి
నాన్నకు ముద్దు ఇవ్వాలి—నీ
ఒడిలో నిద్దుర పోవాలి [అమ్మా అమ్మా
ఇల్లు చేరే దారే లేదమ్మా
నిన్ను చూచే ఆశే లేదమ్మా

నడవాలంటే ఓపిక లేదు
ఆకలివేస్తూంది [అమ్మా అమ్మా
పలికేందుకు మనిషే లేదు-నిలిచేందుకు నీడే లేదు
బాధగవుంది భయమేస్తూంది
ప్రాణం లాగేస్తుంది... [అమ్మా అమ్మా

ఆత్రేయ : పాట నెం. 4. ఘంటసాల

అయ్యో పసివాడా! అయ్యో పాపం పసివాడా!
దేవుడు ఉన్నాడా, నీపై ద్వేషం పూనాడా
అభమూ శుభము ఎరుగని నిన్ను అనాధచేశాడా!
పగబట్టిన విధి నిన్ను పసిగట్టి కాటేసిందా

కలుషం ఎరుగని నీ కళ్ళల్లో విషాన్ని చిమ్మా
కబోధి చేసిందా [అయ్యో పసివాడా
ఆకలితో నిన్ను కబళించాలని వెంటాడెను
యీ క్రూరమృగం
మరాశతో నీ తుది చూడాలని ఉన్నారయ్యా
బంధుజనం [అయ్యో పసివాడా

నీ తల్లి నీ కోసం నిలుపుకుంది ప్రాణాలు
నీ తండ్రి నిను తలచి కురిపించెను కన్నీళ్ళు
ఆ కడుపు తీపే నిను కాపాడాలి
ఆ కన్నీళ్ళే నీ కనుచూపివ్వాలి [అయ్యో పసివాడ

పాట నెం. 5.

కొసరాజు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం
ఎల్. ఆర్. ఈశ్వరి, బృంద

మంచి యన్నదే కానరాదు యీ
మనుషుల లోనా ... హా తేరి
నీతి యన్నదే లేనేలేదు
మనసులలోనా ... హా తేరి
చేసిన మేలూ గంగలో కలిపి
గొంతులు కోస్తారోయ్ [మం
ఆపదవస్తే - బాపురంటరూ
అయ్యో బాబని కాళ్ళబడతరు
ఏరుదాటి ఒడ్డుకు చేరిందే
తెప్పకాల్చి పోతారయ్యో

మక్కు ఉన్న విశ్వాసం యీ
నరుడికి లేదయ్యో [మంచి

నావాడంటే - ప్రాణం యిస్తాం
నమ్మకమంటే - మా తలదీస్తాం
చెప్పిన మాటా చెల్లిస్తాం
కోయరాజులం అనిపిస్తాం
దొంగచాటుగా-ద్రోహంచేస్తే
అమ్మకు బలిఇస్తాం [మంచి

సాంకేతిక నిపుణులు

కథ, మాటలు, అనుకరణ : గొల్లపూడి

సంగీతం : సత్యం కళ : ఎస్. కృష్ణారావు

నృత్యం కె. ఎస్. రెడ్డి ఫైట్స్: మాధవన్

కూర్పు : బాలు

ఛాయ : కన్నప్ప W I C A

మేకప్ : ఎ. రామకృష్ణ, నాగేశ్వరరావు

పాటలు ; ఆత్రేయ, సి. నారాయణ రెడ్డి, కొసరాజు

నేపథ్యగానం : ఘంటసాల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పి. సుశీల, ఎల్. ఆర్. ఈశ్వరి

పాటలు రీరికార్డింగ్ : కోటేశ్వరరావు (జెమిని)

మాటలు : హరి (వాహిని)


స్టూడియో : వాహిని

లేబరేటరీ : జెమినీ కలర్ లేబరేటరీ

విడుదల : లక్ష్మీ ఫిలింస్

దర్శకత్వం : వి. రామచంద్రరావు, B A (HONS)

నిర్మాత : ఎ. శేషగిరిరావు



జగపతి పిక్చర్స్ వారి
ఆరాధన
నిర్మాతలు .. రంగారావు & రాజేంద్రప్రసాద్
దర్శకత్వం
వి. మధుసూదనరావు
వాహినీ రిలీజ్.